TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 142 | శనివారం 16-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

### సీఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 23:** 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు.

**రాహుల్ తరవాత తాను జాతీయ రాజకీయాల్లో సెకండ్ ప్లేస్‌ను ఆక్రమిస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు.**




> "రాహుల్‌ను ప్రధానిని చేయడమే నా లక్ష్యం, ఆ తరువాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా"
> – సీఎం రేవంత్ రెడ్డి

# రైతులకు శుభవార్త..

## మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు





- దేశ ప్రజలకు చల్లని కబురు చెప్పిన ఐఎండీ
- మే 26న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు
- సాధారణం కంటే ఐదు రోజుల ముందే ఎంట్రీ అవకాశం
- వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థకు రుతుపవనాలే జీవనాడి
- ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల ఆందోళన
- జూన్--జులైలో సాధారణ వర్షాలు కురిసే సూచనలు
- ఆగస్టు--సెప్టెంబర్‌లో వర్షపాతంపై ప్రభావం అవకాశం

## ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్

శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి నారా లోకేశ్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని మంత్రి సందర్శించారు. ప్రశాంతి నిలయంలో లోకేశ్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేట్ రాష్ట్ర కార్యదర్శి బి.వి రాముడు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) తయారీ కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొనన్నున్నారు. పేజి 2లో ▶



## భార్యతో విభేదాలు.. నాలుగేళ్ల కుమార్తెను బావిలో పడేసిన తండ్రి




కోరుకొండ: తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలంలో దారుణం చోటుచేసుకుంది. భార్యపై కోపంతో కుమార్తెను కడతేర్చాడు ఓ కర్కశ తండ్రి. కోరుకొండ మండలంలోని గాడరాడకు చెందిన రామవరపు రాజు, నీలిమ దంపతుల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్యపై కోపంతో.. తన రెండో కుమార్తె లహరి (4)ని బావిలో పడేసి హత్య చేశాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుకొండ పోలీసులు తెలిపారు. పేజి 2లో ▶

## ఘోరం: ముంబయి మాఫియాలో చేరేందుకు తల్లిని కిరాతకంగా చంపేసి..



రాజాం గ్రామీణం: నవ మాసాలు మోసి అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడే ఆ తల్లిపాలిట శాపంగా మారాడు. 'అలవాట్లు మార్చుకో.. క్రమశిక్షణతో బతుకు.. బాగా చదువుకో..' అని చెప్పిన తల్లి మాటలు ఆ కుమారుడికి రుచించలేదు. పేజి 2లో ▶

## ప్రధాని మోదీ పిలుపు.. సుప్రీంకోర్టు పొదుపు చర్యలు



పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు (సోమ, శుక్రవారం) పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చుని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. పేజి 2లో ▶

## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

### మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం

### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ



## పెట్టుబడుల ఆకర్షణతో యువతకు ఉపాధి అవకాశాలు: శ్రీధర్‌బాబు



సంగారెడ్డి: పెట్టుబడుల ఆకర్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా తోగర్‌పల్లిలో కేజేఎస్ పరిశ్రమకు మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. "పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. జహీరాబాద్‌లో నిమ్జ్ మాన్యుఫ్యాకర్చింగ్ జోన్ కోసం ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాం. యువత నైపుణ్యాలు మెరుగుపర్చి రాష్ట్రాన్ని శక్తిమంతంగా మార్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాం" అని శ్రీధర్‌బాబు వివరించారు.

## భోజ్‌శాల ఆలయం హిందువులదే:

### మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు




## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, పేజి 2లో ▶

# సంపాదకీయం

## జాతి నిర్మాణంలో 'జుగల్బందీ'లు

ఏడు సంవత్సరాల క్రితం (6 ఆగస్టు 2019) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో నా సహచరులతో పిచ్చాపాటీ చేస్తున్నాను. అంతకు ముందు రోజు పార్లమెంటు, కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన అధికరణ 370ని రద్దు చేయడం గురించి మా సంభాషణ సాగుతోంది. కంప్యూటర్ సైంటిస్ట్ అయిన నా యువమిత్రుడు ఒకరు ఇలా వ్యాఖ్యానించారు: 'ఇప్పుడు మనం చూస్తుంది మోదీ రెండోపాలన ఆరంభం కాదు, అమిత్ షా మొదటి పాలన ప్రారంభం'. భారతదేశపు ఏకైక ముస్లిం మెజారిటీ రాష్ట్రమైన కశ్మీర్ స్థాయిని తగ్గించే పథక రచన, దాని అమలులో ప్రధానపాత్ర వహించింది కొత్త హోం మంత్రి అమిత్ షా అని మరి చెప్పనవసరం లేదు. అధికరణ 370 రద్దు అమిత్ షా పాలన ప్రారంభం అన్న వ్యాఖ్య ఒక అతిశయోక్తే. అయితే షా ఇప్పుడు భారత ప్రభుత్వంలో రెండో అత్యంత శక్తిమంతుడైన నాయకుడు మాత్రమే కాదు, ప్రధానమంత్రి మినహా మరెవరికీ లేని అధికారాలను పూర్తి స్వతంత్రతతో నిర్ణయాత్మకంగా చెలాయిస్తున్న నేత.మోదీ--షా జుగల్బందీ (ఇరువురి మధ్య అత్యంత సమన్వయంతో కూడిన రాజకీయ భాగస్వామ్యాన్ని సూచించే రూపకాలంకారమది) భారతీయ జనతా పార్టీ చరిత్రలోగానీ, స్వతంత్ర భారతదేశ పాలనా చరిత్రలోగానీ ప్రత్యేకమైనదేమీ కాదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ మధ్య భాగస్వామ్యాన్నే చూడండి. అది సార్థకమైనది, ఆదర్శప్రాయమైనది. అయితే వర్తమాన రాజకీయాల తర్కవితర్కాలు ఆ శిఖర సమానులను ప్రత్యర్థులుగా, పరస్పర శత్రువులుగా చిత్రిస్తున్నాయి. నిజానికి వారిరువురూ నిస్వార్థ స్నేహితులు, సన్నిహిత సహచరులు. దేశ విభజన కల్లోలంలో వారిరువురు అధికార స్వార్థాలకు తావివ్వకుండా తమ తమ విధ్యుక్త ధర్మాలను కలసికట్టుగా నిర్వహించి ఉండకపోతే సమైక్య, ప్రజాస్వామిక భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించి వర్ధిల్లేదే కాదు. పటేల్ తన అసాధారణ రాజనీతిజ్ఞత, కార్యదక్షతతో భారతదేశాన్ని భౌగోళికంగా సమైక్యపరిచి, పరిపాలనా వ్యవస్థను ఆధునికీకరించారు. హిందూ మితవాదులను, వామపక్షీయులను నియంత్రించారు. డాక్టర్ అంబేద్కర్ నిర్దేశకత్వంలో ఆరంభమైన రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియకు కాంగ్రెస్ నుంచి పరిపూర్ణ, ఫలప్రదమైన మద్దతు లభించేలా చూశారు. అదే సమయంలో లౌకిక ప్రజాస్వామ్య సమాజంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడంలో జవహర్‌లాల్ నెహ్రూ కీలకపాత్ర వహించారు. సమ్మిళిత పౌరసత్వాన్ని ప్రోత్సహించడం, మైనారిటీలకు సమాన హక్కులు కల్పించడం, జెండర్ సమానత్వాన్ని సమర్థించడం, సకల అంతరాలకు అతీతంగా వయోజన ఓటు హక్కు కల్పించడం మొదలైన ప్రగతిశీల కృషితో ఆసేతు హిమాచలం సమస్త భారతీయులలో భావోద్వేగ సమైక్యతను నిర్మించి పెంపొందించారు. పలు విషయాలలో నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు ఉన్నాయి. అయితే విశాల జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆ విభేదాలను విస్మరించి వారు కలసికట్టుగా కృషి చేశారు. డాక్టర్ అంబేద్కర్, ఇతర నాయకులు, సమర్థులైన సివిల్ సర్వెంట్ల సహాయ సహకారాలు వారికి నిస్వార్థంగా లభించేవి. నవభారత నిర్మాణంలో నెహ్రూ--పటేల్ భాగస్వామ్యం కీలకమైన, నిర్ణయాత్మకమైన పాత్ర వహించిందని చరిత్రకారులు ధ్రువీకరించారు.1960వ దశకంలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన ముఖ్య కార్యదర్శిగా మాజీ దౌత్యవేత్త పి.ఎన్.హక్సర్‌ను నియమించడంతో దేశ పాలనను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన రెండవ భాగస్వామ్యం ప్రభవించింది. ఇందిర కేబినెట్ మంత్రులలో మహాశక్తిమంతుడుగా హక్సర్ అతి కొద్ది కాలంలోనే పరిణమించారు. ఇందిరకు కుడి భుజంగా, ప్రభావశీల సలహాదారుగా ఆయన పేరు పొందారు. ఇందిరాగాంధీకి అజరామర కీర్తిప్రతిష్ఠలు సమకూర్చిన బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం విజయంలో హక్సర్ కీలకపాత్ర నిర్వహించారు. వ్యవసాయం, అంతరిక్ష రంగాలలో ఉత్కృష్టమైన పరిశోధనలను ప్రోత్సహించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని దెబ్బతీసిన ఇందిర ఆర్థిక విధానాల నిర్ణేత కూడా హక్సరే. 1975లో ప్రధాని ఇందిర తన రెండవ కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రాధాన్యమిస్తూ హక్సర్‌ను తొలుత దూరంపెట్టి, ఆ తరువాత పూర్తిగా ఉపేక్షించారు. ఇలా మొదలైన ఇందిర--సంజయ్ భాగస్వామ్యం భారత్ నిరంకుశ పాలనలోకి జారిపోవడానికి కారణమయింది. పౌర స్వేచ్ఛల అణచివేత జరిగింది. పత్రికా స్వాతంత్ర్యం హరించింది. న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి అనుకూలంగా నియంత్రించారు. పౌర, పోలీసు అధికారులు తల్లీతనయులకు పూర్తిగా విధేయులు అవడం అనివార్యమయింది. ఇందిర--హక్సర్ భాగస్వామ్యం వలే ఇందిర--సంజయ్ భాగస్వామ్యం జాతి శ్రేయస్సుకు దోహదం చేసిన సార్థక విజయాలను సాధించలేదు.దేశ పాలనలో తదుపరి ప్రముఖ భాగస్వామ్యం ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌ది. 1991--96 సంవత్సరాల మధ్య ఈ నాయకద్వయం దేశ ఆర్థిక వ్యవస్థను లైసెన్స్--పర్మిట్--కోటా రాజ్ నుంచి విముక్తం చేశారు. దేశ ప్రజల ఆర్థిక, వ్యవస్థాపనా సామర్థ్యాలకు ఊపిరులు పోశారు. పీవీ--మన్మోహన్ భాగస్వామ్యం దేశ ప్రజల పేదరికాన్ని తగ్గించింది. మధ్యతరగతి ప్రజల సమున్నతికి తోడ్పడింది. ప్రపంచంలో దేశ ప్రతిష్ఠను ఇతోధికంగా పెంపొందించింది.పీవీ--మన్మోహన్ అనంతరం అటల్‌బిహారీ వాజపేయి --లాల్‌కృష్ణ ఆడ్వాణీ రాజకీయ భాగస్వామ్యం రంగంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కు ప్రధాన సవాల్‌దారుగా బీజేపీని నిలబెట్టేందుకు 1980లు, 1990ల్లో ఈ నాయకద్వయం కలిసికట్టుగా కృషిచేసింది. 1998--2004 సంవత్సరాల మధ్య బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు వాజపేయి ప్రధానమంత్రి, ఆడ్వాణీ హోం మంత్రి. పీవీ--మన్మోహన్‌ల ఆర్థిక సంస్కరణలను వీరు కొనసాగించారు. ఈ కృషిలో వాజపేయి--ఆడ్వాణీకి జస్వంత్‌సింగ్, యశ్వంత్‌సింగ్ మొదలైన సమర్థనేతల సహకారం లభించింది. అయితే బీజేపీ ప్రభుత్వం బహుళ పార్టీల సంకీర్ణం కావడంతో సంఘ్ పరివార్ ఆధిపత్యవాద ధోరణులు పాలనలో ప్రాబల్యం వహించేందుకు ఆస్కారం లేకపోయింది.2004 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ ఓడిపోయింది. దరిమిలా ఒక దశాబ్దం పాటు కాంగ్రెస్ ప్రధాన భాగస్వామిగా సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. ఈ కాలంలో ఇద్దరు వ్యక్తులు మరెవ్వరి కంటే ఎక్కువ అధికారాలను చెలాయించారు. వారిలో ఒకరు ప్రధాని మన్మోహన్‌సింగ్, మరొకరు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ. మన్మోహన్ నిర్దేశకత్వంలో దేశ ఆర్థిక పురోగతి ప్రభావదాయకంగా ముందుకు సాగింది. సోనియా, ఆమె జాతీయ సలహామండలి మార్గదర్శకత్వంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని సమకూర్చేందుకు విలువైన కృషి జరిగింది. 2014 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం పాలయింది, బీజేపీ అధికారంలోకి వచ్చింది.నరేంద్రమోదీ--అమిత్ షా భాగస్వామ్యం మన రాజకీయాలలో ఏడవ కీలక భాగస్వామ్యం. దేశ పాలన, భారతీయుల వ్యవహారాలలో ఈ ఇరువురు వ్యక్తులు, వారి రాజకీయ భాగస్వామ్యం కీలకపాత్ర వహించడం ప్రారంభమయింది. 2002--14 సంవత్సరాల మధ్య ఈ నాయకద్వయం గుజరాత్ రాజకీయాలలో కలిసికట్టుగా పనిచేశారు. 2014 నుంచి జాతీయ రాజకీయాలనూ నిర్దేశిస్తున్నారు. గత 24 సంవత్సరాలలో వీరిద్దరూ ఒక్కసారి కూడా రాజకీయ అధికారాన్ని కోల్పోలేదు. నిజానికి వారు తమ అధికారాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వస్తున్నారు. తొలుత గుజరాత్‌ను ఏకపార్టీ రాష్ట్రంగా చేశారు. ఆ తరువాత దేశవ్యాప్తంగా బీజేపీ అడుగుజాడలను విస్తరిస్తున్నారు.

రాజకీయ దీర్ఘకాలికత, సాఫల్యత పరంగా చూస్తే మోదీ--షా భాగస్వామ్యం ప్రభావవంతమైనది. అయితే ఈ నాయకద్వయం అధికారాన్ని ఎలా సాధించారు, అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేశారు అన్నది అవలోకిస్తే వారి రికార్డు వెలుగు బాటల చరిత్రగా కనిపించదు. అధికార సముపార్జనకు వారు ప్రత్యర్థి పార్టీలను ఆర్థిక ప్రలోభాలు, నిర్బంధాలతో నిట్టనిలువునా చీల్చివేశారు.

మీడియాను బెదిరింపులతో లోబరచుకుని వ్యక్తిగత, పార్టీపర ప్రచారానికి వినియోగించుకున్నారు. న్యాయవ్యవస్థనూ మచ్చిక చేసుకున్నారు. భారత సమాఖ్య పాలనావిధానాన్ని బలహీనపరిచారు. రాజ్యాంగ సంస్థల, మరీ ముఖ్యంగా ఎన్నికల సంఘం స్వతంత్రత, నైతిక నిష్ఠను నిమజ్జనం చేశారు. అతి కొద్దిమంది పెట్టుబడిదారులకు (ప్రత్యేకించి సొంత రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యాపార దిగ్గజాలు) అనుకూలంగా వ్యవహరించారు. విదేశీ మదుపుదారులు నిష్క్రమించే పరిస్థితులు కల్పించారు. వస్తూత్పత్తి రంగంలో ఉద్యోగావకాశాలను పెంపొందించడంలో విఫలమయ్యారు. వైజ్ఞానిక పరిశోధనలను రాజకీయీకరణ చేశారు. అడవులు, నీటి వనరులను నాశనం చేశారు. ఇవన్నీ దేశ ఆర్థిక పురోగతికి ప్రతిబంధకాలుగా పరిణమించాయి.

మోదీ--షా రాజకీయ జుగల్బందీ కారణంగా మన ప్రజాస్వామ్య వ్యవస్థకు వాటిల్లిన నష్టం, భారత అభ్యుదయానికి ఏర్పడిన అవరోధాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మన సామాజిక, సాంస్కృతిక వైవిధ్య సంప్రదాయాలపై దాడులను ఈ నాయకద్వయం పర్యవేక్షిస్తోంది, ప్రోత్సహిస్తోంది. బీజేపీ అధికారంలో ఉన్న చోటల్లా ద్వితీయస్థాయి పౌరులుగా ముస్లింలు పరిగణన పొందుతున్నారు. చట్టసభలలో వారికి ప్రాతినిధ్యమే ఉండని పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో నేను ఇదే కాలమ్‌లో పేర్కొన్నట్టుగా స్వతంత్ర భారతదేశ చరిత్రలో మున్నెన్నడూ లేని రీతిలో మోదీ--షా భారత్ ఒక హిందూ పాకిస్థాన్‌గా పరిణమించే స్థితికి వేగంగా చేరుకుంటోంది. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే స్వతంత్ర భారతదేశ పాలనలో కీలకపాత్ర వహించిన ఏడు భాగస్వామ్యాల-- నెహ్రూ--పటేల్; ఇందిర--హక్సర్; ఇందిర--సంజయ్; పీవీ--మన్మోహన్; సోనియా--మన్మోహన్; వాజపేయి--ఆడ్వాణీ; నరేంద్ర మోదీ--అమిత్ షా-- లో మొదటిదే నిస్సందేహంగా సమున్నతమైనదీ, నిర్మాణాత్మకమైనదీ అని, మూడవది, ఏడోది నష్టదాయకమైనవీ, వినాశనకరమైనవీ అని చరిత్ర తప్పక తీర్పునిస్తుంది.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

మొదటి పేజీ తరువాయి

ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ÷ఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ధి చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్‌గా తీసుకుని , లబ్ధిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ÷ాష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ప్రశాంతి నిలయం దర్శించుకున్న లోకేశ్



మొదటి పేజీ తరువాయి

ఏఎంసీఏ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్, ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ, ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. రూ.15,803 కోట్లతో ఏఎమ్‌సీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. దీంతో 7,500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నారు.

# ముంబయి మాఫియాలో చేరేందుకు తల్లిని కిరాతకంగా చంపేసి..

మొదటి పేజీ తరువాయి

ఆమె పెట్టిన చిన్నపాటి ఆంక్షలకు విసుగు చెంది తన స్నేహితుడితో కలిసి కిరాతకంగా కడతేర్చాడు. సభ్యసమాజం నివ్వెరపోయేలా చేసిన ఈ ఘటన విజయనగరం జిల్లా రాజాం పట్టణ పరిధిలోని డోలపేటలో చోటుచేసుకుంది. చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు తెలిపిన ప్రకారం.. కేసు వివరాలివీ..డోలపేటకు చెందిన ముంజేటి స్పందన (34) ఈనెల 4న హత్యకు గురయ్యారు. ఇంటి పక్కనున్న చెరువులో ఆమె మృతదేహం లభ్యమైంది. అప్పటికే కుమారుడు (16) అదృశ్యమయ్యాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు స్పందన మృతిపై రాజాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి శరీరంపై 16 కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. ప్రధానంగా కుమారుడి అదృశ్యం, ఇంట్లోని బంగారం మాయం కావడంతో అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆ దిశగా దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో కుమారుడే తన స్నేహితుడి (మైనర్) సాయంతో తల్లిని పాశవికంగా హతమార్చినట్లు నిర్ధరణకు వచ్చారు. తల్లి చెప్పిన మంచి మాటలు రుచించకపోవడం, జపాన్ యానిమేషన్ మాఫియా సినిమాల ప్రభావంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తేల్చారు. సుమారు ఐదున్నర తులాల బంగారం తీసుకుని ముంబయి పారిపోవడానికి యత్నించారు. అక్కడికి వెళ్లి మాఫియాలో చేరాలనే లక్ష్యంతో ఇద్దరు మైనర్లు ఈ హత్యకు పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను తిరుపతిలో అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

# రైతులకు శుభవార్త..

మొదటి పేజీ తరువాయి

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న దేశ ప్రజలకు వాతావరణ విభాగం చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది.భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

# ప్రధాని మోదీ పిలుపు.. సుప్రీంకోర్టు పొదుపు చర్యలు

మొదటి పేజీ తరువాయి

కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది.

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

# భోజ్‌శాల ఆలయం హిందువులదే:

మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా కొనసాగుతున్న మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్‌శాల/కమల్ మౌలా (ఐష్టౣతీ దీష్ట్రశీయంష్ట్రుశ్రీఖ =శీష) ఆలయ వివాదంలో అక్కడి హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ వివాదాస్పద స్థలం ఆలయానికే చెందుతుందని ఇండౌర్ ద్విసభ్య ధర్మాసనం హిందూ పిటిషనర్లకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ ఆలయాన్ని పురావస్తుశాఖ అధీనంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ ఆలయంలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుచేసుకోవచ్చని కేంద్రానికి సూచించింది. ఈ ప్రదేశంలో ఎన్నోఏళ్ల పాటు దైవ ఆరాధన కొనసాగినట్లు భారత పురావస్తు శాఖ(ఏఎస్ఐ) చేసిన సర్వేలో తేలిందని ధర్మాసనం పేర్కొంది. పారమార వంశానికి చెందిన రాజా భోజ్‌తో సంబంధం ఉన్న సంస్కృత విద్యాకేంద్రంగా ఇది ఉండేదని పలు చారిత్రక సాహిత్యాలు రుజువు చేస్తున్నాయని పేర్కొంది. మసీదుకు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని ధర్మాసనం ముస్లిం వర్గాలకు సూచించింది. ఇండౌర్ ధర్మాసనం తీర్పు నేపథ్యంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. భోజ్‌శాల ఆలయ వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. భోజ్‌శాలలోని మధ్యయుగం నాటి పవిత్రస్థలాన్ని హిందువులు వాగ్దేవి (సరస్వతి) దేవాలయంగా భావిస్తారు. ముస్లింలు దాన్ని కమల్ మౌలా మసీదుగా వ్యవహరిస్తుంటారు. 2003 ఏఎస్ఐ (ూూ×) ఒప్పందం ప్రకారం, హిందువులు మంగళవారాల్లో, ముస్లింలు శుక్రవారాల్లో ప్రార్థనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ ప్రదేశంలో ఆరాధన కోసం ప్రత్యేక హక్కులు కోరుతూ హిందూ వర్గం ఈ ఒప్పందాన్ని హైకోర్టులో సవాలు చేసింది. ఆలయ స్థలం మసీదుకు చెందిందని ముస్లిం వర్గాలు వాదించాయి. దీంతో ఈ ప్రాంతంలో 2024లో 98 రోజుల పాటు పురావస్తు శాఖ సర్వే నిర్వహించి 2024 జులై 15న కోర్టుకు నివేదిక సమర్పించింది. దీనిపై మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్ బెంచ్ నేడు విచారణ జరిపింది.

# జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోలు

- రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు
- లారీలు వ్యాన్లు ట్రాక్టర్లలో తరలింపుకు అనుమతి
- ప్రత్యామ్నాయ గోదాముల్లో ధాన్యం దిగుమతి
- చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం
- రైతులు ఆందోళన చెందవద్దు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ/ప్రజాదివాస్ మే 15

జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపరిల్ పార్కులోని గోదాములలో వరి ధాన్యం దిగుమతి ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని లారీలు వచ్చాయి? ఎన్ని అన్లోడింగ్ చేశారు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని వారు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. దాన్యం దిగుమతి కోసం గోదాములను వాడుకునేందుకు ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. ఇక్కడ హమాలీలు వెంటవెంటనే ధాన్యం దిమ్మతి చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భోజన సదుపాయం, వసతి సదుపాయం కల్పిస్తున్నారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. గతంలో కంటే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు అందరి సహకారంతో దాన్యం కొనుగోలు ప్రక్రియ సాగుతుందని పేర్కొన్నారు.

# అనుపురం గ్రామంలో ఘనంగా 'బడిబాట'.. ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలని సర్పంచ్ పిలుపు

వేములవాడ/ప్రజాదివాస్ మే 15




ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: అనుపురంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ

వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో 'బడిబాట' (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట) కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామ పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అనుపురం గ్రామ సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలలోనే ఉండాలని, ఎవరూ కూడా చదువుకు దూరం కాకూడదని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యాబోధన అందుతుందని, కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆమె కోరారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు సమన్వయంతో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విట్టల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. గ్రామంలోని ప్రతి చిన్నారిని బడికి పంపించేలా ఉపాధ్యాయ బృందం నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, విద్యా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు కవిత, రమేష్, దేవేందర్, మానువాడ శంకర్, రజిత రమేష్, నికిత రమేష్, నీరజలతో పాటు గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ. 80 లక్షలతో వైకుంఠ ధామానికి రక్షణ గోడ.. స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ రూపురేఖలు మారుస్తాం: పుల్కం రాజు
- పట్టణ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి..



వేములవాడ/ప్రజాదివాస్ మే 15

వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి ఎల్లమ్మ దేవస్థానం ప్రాంతంలో గల స్వజల బావి ప్రక్కన వైకుంఠ ధామానికి 80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వైకుంఠ ధామం (స్మశాన వాటిక) కాంపౌండ్ వాల్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్థానిక కౌన్సిలర్ మరియు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల లభ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతిలో ప్రజలు, మున్సిపల్ యంత్రాంగం భాగస్వాములు కావాలని, అభివృద్ధి పనులకు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.స్థల పరిశీలన అనంతరం పుల్కం రాజు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మాట్లాడారు. వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రస్తుత పాలకమండలి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం వంటి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా నాలుగో వార్డులో సుమారు 80 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ పనులను ఎలాంటి అలసత్వం లేకుండా, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో వేములవాడ రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, ఆయన నాయకత్వంలో పట్టణానికి మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పుల్కం రాజు తెలిపారు. వార్డుల వారీగా ప్రజల నుంచి వస్తున్న వినతులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనులు జరగాలని సూచించారు. ప్రజలు కూడా తమ వార్డుల్లో జరుగుతున్న పనులను గమనిస్తూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పుల్కం రాజు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు తోటరాజు, కొండ రాజశేఖర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్‌సీపీసీఆర్ చైర్‌పర్సన్, సభ్యుల శ్రీ భీమేశ్వర స్వామివారి దర్శనం



వేములవాడ/ప్రజాదివాస్ మే 15

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన, వందన గౌడ్, బండి అపర్ణ, వచన్ కుమార్ రెడ్డి, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర్ శర్మ వారికి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ , వి. వెంకట ప్రసాద్, ఆలయ ఉద్యోగులు మరియు వేద పండితులు పాల్గొన్నారు

# డిజిటల్ బాటలో గ్రామీణ భారతం: 'సర్పంచ్ సంవాద్'లో తెలంగాణ సర్పంచుల హవా..

- మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డికి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి!

వేములవాడ/ప్రజాదివాస్ మే 15

గ్రామీణ భారతం డిజిటల్ బాట పడుతోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే వ్యవసాయ రంగం బలోపేతమై, పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తాయని తెలంగాణ సర్పంచులు జాతీయ వేదికపై చాటిచెప్పారు. 'సర్పంచ్ సంవాద్' వేదికగా నిర్వహించిన 'డిజిటల్ కృషి - సమృద్ధి గావ్' పోటీలో దేశవ్యాప్తంగా అనేకమంది గ్రామ సర్పంచులు తమ వినూత్న ఆలోచనలను పంచుకోగా, అందులో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతిభ జాతీయ స్థాయిలో మువ్వన్నెల జెండాలా మెరిసింది. వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామానికి చెందిన సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి భారతదేశం మొత్తం మీద పాల్గొన్న సర్పంచ్‌లలో నెంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుని ప్రథమ బహుమతి సాధించగా, చీపూర్ గ్రామానికి చెందిన సారంగి శాంతి కుమార్ ద్వితీయ బహుమతిని సాధించి తెలంగాణ కీర్తిని నిలిపారు. హర్యానాకు చెందిన అజయ్ కుమార్ తృతీయ బహుమతిని అందుకున్నారు.వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీ వినియోగం, రైతులకు ముందస్తు సమాచారం అందించే విధానాలు, పారదర్శక గ్రామ పాలన, గ్రామ స్థాయిలో సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయడంలో మల్లారం గ్రామం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచింది. ఈ విజయానికి ప్రధాన



కారణం మల్లారం గ్రామపంచాయతీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ వెబ్‌సైట్ (https://www.mallaramgramapanchayat.com/en) . గ్రామ ప్రజలకు, రైతులకు, యువతకు మరియు ప్రభుత్వ సేవలకు ఒకే వేదికగా పనిచేస్తున్న ఈ వెబ్‌సైట్‌ను సర్పంచ్ సంగం అర్పిత కుమారుడు, యువ ఇన్నోవేటర్ సంగం సమ్విత్ రెడ్డి రూపొందించడం విశేషం. గ్రామ స్థాయి పాలనలో సాంకేతికతను ఉపయోగించి గ్రామాన్ని డిజిటల్ మోడల్ విలేజ్‌గా మార్చాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ ప్లాట్‌ఫామ్ ప్రస్తుతం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది.ఈ సందర్భంగా మల్లారం సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీలో ప్రథమ బహుమతి రావడం తన గ్రామానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ సాధనాల ద్వారా సాగు ఖర్చును తగ్గించి, దిగుబడిని పెంచేలా రైతుల్లో అవగాహన కల్పించడంపై తాము చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. సాంకేతికతను సామాన్య రైతుకు చేరువ చేయడంలో స్థానిక నాయకత్వం ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని, రాబోయే రోజుల్లో తమ గ్రామాన్ని డిజిటల్ వ్యవసాయంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా వందలాది మంది గ్రామ సర్పంచులు తమ వినూత్న ఆలోచనలతో ఈ పోటీలో పాల్గొనగా, తెలంగాణలోని ఇద్దరు సర్పంచులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడం విశేషం. డిజిటల్ వ్యవసాయం, గ్రామ అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పారదర్శకత అనే నాలుగు అంశాలను సమన్వయం చేస్తూ మల్లారం గ్రామపంచాయతీ దేశానికి దిక్సూచిగా నిలుస్తోంది. ఈ అరుదైన పురస్కారం దక్కిన సందర్భంగా సర్పంచ్ సంగం అర్పితకి, వెబ్‌సైట్ డెవలపర్ సంగం సమ్విత్ రెడ్డికి, అలాగే మల్లారం గ్రామ ప్రజలకు పలు వర్గాల నుండి, అధికారుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మల్లారం గ్రామంలో ప్రారంభమైన డిజిటల్ మార్పు... ఇప్పుడు దేశానికి ఆదర్శంగా మారుతోంది.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే నెపంతోతెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**– నాగర్ కర్నూల్ జిల్లా టీజేఏసీ కన్వీనర్ నాసరయ్య,ఫ్రీడమ్ ఫైటర్ శ్రీనివాస్**





ప్రజాదివాస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ఉద్యమకారులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం జేఏసీ నేతలును, ప్రభుత్వ తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల లో భాగంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేత తెలంగాణ మలిదశ తొలి దశ ఉద్యమకారులకు పెన్షన్స్ సౌకర్యం 25000 మరియు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ ప్రశంసాపత్రాలు, రైలు , బస్సు పాసులు, మరియు ఆరోగ్య భీమా కల్పిస్తానని అట్టి హామీని నెరవేర్చాలని, ఉద్యమకారులు శాంతియుతంగా గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తుంటే తీవ్రవాదుల కంటే హీనంగా ఉద్యమకారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం కాదు అన్నారు. 02.06.2026 రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చకుంటే ఉద్యమకారుల ఉద్యమాన్ని తీవ్రతరం చేసి సాధించుకునే దిశగా ముందుకెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకపక్క ఉద్యమకారులు ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలను పోషించుకోలేని స్థాయిలో తీవ్ర దుర్భర జీవితాలు అనుభవిస్తూ రోగాల బారినపడి అనేక మంది ఉద్యమకారులు మరణిస్తుంటే ప్రభుత్వానికి పట్టదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల పట్ల కాలయాపన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎంతకైనా తెగించి తీరుతామని వారు అన్నారు. జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులను ఆదుకోవాల్సిన అవసరం రేవంత్ ప్రభుత్వం పై ఉందని వారు గుర్తు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం చేయాలి,

**అధికారులకు వినతి పత్రం**




ప్రజాదివాస్

ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని సారపాక మేజర్ గ్రామపంచాయతీలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో సుందరయ్య నగరంలో సీసీ రోడ్డు వేశారు ఇంకా కొన్ని రోడ్లు మిగిలిపోయాయి ఆ రోడ్లను వెంటనే వేయాలని వర్షాకాలం రాబోతుందని మళ్లీ ఆ రోడ్లన్నీ బురద అవుతాయని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్కె అబిద అధికారులు కోరింది అంతేకాదు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని రెండు ఫోటోలు తీసి పద్ధతి రద్దు చేయాలని కళ్ళు తీసే పద్ధతి రద్దుచేసి పాత పద్ధతిలోని పని చేపించాలని అర్హత కలిగిన వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే కనకం వెంకటేశ్వర్లు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కనకం వెంకటేష్ నాగమణి సహేదా రమ ముంగి లక్ష్మి మౌలాంబి షాకిర తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వంశీ కృష్ణ అహంకార పూరిత తీరుపై తీవ్ర నిరసన

**– ఇరువర్గాల మధ్య తోపులాట....దళారుల చేతుల్లో మోసపోతున్న రైతులు**

ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు రైతుల పట్ల, ప్రతిపక్ష నాయకుల పట్ల ప్రదర్శించిన అహంకారపూరిత, బాధ్యతారహిత తీరును బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ఇంకా రైతుల నుంచి కొనుగోలు ఎందుకు చేయడం లేదని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించగా రైతుల సమస్యపై సమాధానం చెప్పాల్సిన ఎమ్మెల్యే మీ మోడీని కొనమను పో అంటూ అత్యంత దురుసుగా, అహంకారంతో మాట్లాడుతూ.. వంగూరు బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి గారిని నెట్టివేయడం ఆయన అహంకారానికి పరాకాష్ట. కాంగ్రెస్ గుండాల దౌర్జన్యం ఎమ్మెల్యే పీఏ మరియు కాంగ్రెస్ గుండాలు సైతం బీజేపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి దిగి, వారిని తోసివేశారు. దళారుల పాలవుతున్న రైతన్న కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం వల్ల, అధికారుల నిర్లక్ష్యం వల్ల వడ్లు, మొక్కజొన్నలు కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారుల చేతుల్లో తీవ్రంగా మోసపోతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన సమయంలో కొనుగోళ్లు జరగక రైతులు కన్నీరు పెడుతుంటే, స్థానిక ఎమ్మెల్యే ఇలా నిర్లక్ష్యంగా,



అహంకారంతో మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే తీరును, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న గుండా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే వడ్లు, మొక్కజొన్నల కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, దళారుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం సాగిస్తూనే ఉంటుందని బిజెపి నాయకులు పేర్కొన్నారు.

# చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం

ప్రజాదివాస్



కొత్తగూడెం :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ సమక్షంలో జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం నిర్వహించబడింది.సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు అందజేయబడినవి.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే గర్భిణీలు బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సి హెచ్ ఓ నాగభూషణం ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ వివిధ విభగాల అధి పతులతో సమీక్ష.

ప్రజాదివాస్

సింగరేణి :కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం నందు మల్టి డిపార్ట్మెంటల్ టిమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగుల బద్రతా ప్రమాణాలు, మరియు కంపెనీ ముందున్న సవాళ్ళు , నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయడం వంటి విషయాలు చర్చించడం జరిగింది అలాగే 2026 --27 సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ వ్యాప్తంగా 680 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని నిర్దేశిచడం జరిగిందని, అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాకు గాను 22.50,(పి వి కె కి 2.50 వి కె సి ఎం కి 20.00) లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా అన్నీ ఏరియాలలో ఈ ఆర్దిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధన గురించి ,ఈ నెల 18వ తేది నుండి అన్ని గనులు విబాగాలలో, మల్టి డిపార్ట్మెంటల్ టీమ్ లు సమావేశాలను నిర్వహించి తద్వారా అధికారులు ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకొని వాటి ద్వారా భద్రత తో కూడిన వార్షిక లక్ష్యాలను చేదించే దిశగా ప్రణాళిక







సిద్ధం చేయడం జరుగుతుందని ఏరియా జిఎం ఎం.షాలెమ్ రాజు తెలిపారు.గనులు విభాగాల ఎండీటీ మీటింగ్ ప్రణాళిక ఈ విదంగా ఉన్నాయి.18 మేఉదయం గంటలకు పివికే 5 ఇంక్లైన్ గని యందు మొదటి షిఫ్ట్ మధ్యహ్నం 3 గంటలకు( రెండవ షిఫ్టు).21 మే : మద్యాహ్నం 3.00 గంటలకు జిఎం కార్యలయం నందు 22 మే : ఉదయం 7గంటలకు వి కె సి ఎం ఏరియా స్టోర్ , మద్యాహ్నం 3.00 గంటలకు సివిల్ ఁ ఎస్ఁ పీసీ , ఎంసీటీసీ ఆర్ డీ పీ డిస్పెన్సరీ నందు.23 మే : ఉదయం 7 గంటలకు ఆర్ సీ హెచ్ పీ , 11గంటలకు ఏరియా వర్క్ షాప్ నందు సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .ఈ సమావేశంలో జిఎం తో పాటు , (ఎస్.ఓ.టు జిఎం) కోటిరెడ్డి , ఏజీఎం (సివిల్) రామకృష్ణ , డిజిఎం (ఐఈడి) యోహాన్ , ఏజిఎం ( ఫైనాన్స్ ) బీబత్స , పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు , డిజిఎం (ఈఁఏం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్ , పర్సనల్ మేనేజర్ తిరుపతి , (ఆర్.సి.హె.చ్.పి) ఇంచార్జ్ ఆజ్మీరా శ్రీనివాస్ , (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున రావు ఏఐటీయూసీ) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య , (ఐఎన్టీయూసీ) వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ , ఇతర విభాగాల అదికారులు పత్రికా మిత్రులు పాల్గొన్నారు.

# బల్మూర్ మండల జినుకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**గ్రామ అధ్యక్షునిగా గోరంట్ల తిరుపతయ్య ఏకగ్రీవం**

ప్రజాదివాస్



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం జినుకుంట గ్రామంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు గ్రామ కమిటీ వేయడం జరిగింది. గ్రామ అధ్యక్షునిగా గోరంట్ల తిరుపతయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైన గోరంట్ల తిరుపతయ్య మాట్లాడుతూ తనమీద నమ్మకంతో గ్రామ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గాను నాయకులకు, కార్యకర్తలకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి గ్రామస్తులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లమల్ల రాంప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీపీ అరుణా నరసింహ రావు , డిసిసి కార్యదర్శి ఖదీర్, మండల ప్రధాన కార్యదర్శి బలరాం నాయక్, బీసీ సెల్ కొండా శివ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండూరు కృష్ణయ్య , సీనియర్ నాయకులు ఆకుతోట శ్రీనివాసులు ,మామిళ్ళ శ్రీను, గోరటి వీరయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి మండల సమైక్య ఆడిటువంద శాతం

ప్రజాదివాస్

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో స్వయంకృషి మండల సమైక్య తో పాటు మండల పరిధిలోని 31 గ్రామ సంఘాల 2025- 2026 వార్షిక ఆడిట్ను ఆడిటర్ బాబు రావు శుక్రవారం నిర్వహించారు సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీలను బ్యాంక్ స్టేట్మెంట్ ప్రకారం పరిశీలించి రిపోర్టు తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీఎం చిలుక సంజీవరావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సత్యనారాయణ, భీముడు, ఎమ్మెస్ ఎ లింగయ్య, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, రామ మంజుల, పద్మ, శ్రీదేవి, కరుణ,తదితరులు పాల్గొన్నారు.



# సాయి నగర్ కాలనీలో అగ్నిప్రమాదం.... బూడిదైన హోటల్

**1,50,000 నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు**



ప్రజాదివాస్
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీలో హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన జొన్న రొట్టెల హోటల్ ప్రమాదవశాత్తు కాలిపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హోటల్ యజమాని పార్వతంలో చెప్పిన వివరాల ప్రకారం బుధవారం రోజు రాత్రి హోటల్ మూసి ఇంటికి వెళ్లిన తర్వాత మధ్య రాత్రి ప్రమాదవశాత్తు టోటల్ కాళీ బూడిదైపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు ఉన్నటువంటి ఒక్కగానొక్క జీవనాధారం కాలిపోవడంతో బాధితురాలైన భారతమ్మ ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. గ్యాస్ లీకేజీ కావడం వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్

**క్రిష్ణగిరిలో ఉత్సాహంగా సాగిన మొక్కలు నాటే కార్యక్రమం**

ప్రజాదివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల్ల టైగర్ రిజర్వ్ తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా క్రష్ణగిరి (ఈగల పెంట)లో నాటే కార్యక్రమం చాలా ఉత్సాహపరితంగా సాగింది. డీజీ స్వాతి లక్రా మార్గదర్శకత్వంలో పర్యావరణ పరిరక్షణ కోసం ఇన్స్పెక్టర్ బి. రవి, ఎస్ఐ లు అనూప్ కుమార్, శ్రావణ్ కుమార్ తో పాటుగా 24 మంది సిబ్బంది నడుం బిగించి మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అదేవిధంగా పచ్చదనం పెంపొందించడం ద్వారానే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని, పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరు పాత్ర వహించాలని ఇన్స్పెక్టర్ రవి తెలిపారు.

# నల్లమల్ల టైగర్ రిజర్వులోని చెంచు పెంటలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**చెంచు గిరిజనుల జీవనోపాధి మరియు సౌకర్యాల గురించి మాట ముచ్చట**



ప్రజాదివాస్
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ టైగర్ రిజర్వులోని చెంచుపెంటలను శుక్రవారం రోజు ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ సందర్శించారు. నల్లమల్ల అడవుల్లోని చెంచు పెంటలను సందర్శించి అక్కడ నివసిస్తున్నటువంటి చెంచు గిరిజనుల జీవనోపాధి మరియు వారికి కావలసిన విద్య, వైద్య, నీటి సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెంచు గిరిజనుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డిఓ, అమ్రాబాద్ ఎంపీడీవో లింగయ్య, అమ్రాబాద్ ఎమ్మార్వో వెంకటేశ్వర రెడ్డి, అమ్రాబాద్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, మన్ననూరు గ్రామ సర్పంచ్ మంజుల రాజారాం, పంచాయతీ కార్యదర్శి బీముడు తదితరులు పాల్గొన్నారు.

# వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా

**- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.వనమా రాఘవేందర్**
**- అధికారులతో రైస్ మిల్లర్లు దళారులు కుమ్మక్కు. వనమా రాఘవేందర్**



ప్రజాదివాస్
చుంచుపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం పెనుగడప వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన దీ=ూ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు.పెనుగడప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం రైతులతో మాట్లాడిన వనమా రాఘవేందర్ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వరి ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం అక్కడున్నటువంటి ప్రభుత్వ అధికారినితో మాట్లాడగా మాపై అధికారులతో మాట్లాడవలసిందిగా అధికారిని, కోరగా అందుబాటులో అధికారులు లేని పక్షంలో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు సరిత గతిన చేయాలని కోరారు, అనంతరం కార్యక్రమాన్ని, ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను చిన్న చూపు చూస్తుందని రైతుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తుందని అదేవిధంగా రైతులకు యూరియా పంపిణీ విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని కరెంటు 24 గంటలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతూ ఇవ్వాలా వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా అదే విధంగా ప్రవర్తిస్తూ కోతలు పెట్టి అప్పటికి దాన్యం కొనుగోలు చేస్తామని నెల రోజులుగా చెబుతూ ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అకాల వర్షం పడితే రైతుల దుస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి టైం కు యూరియా అందించి కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటుచేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కెసిఆర్ కెసిఆర్ ది అని గుర్తు చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,లేనియెడల రైతుల పక్షాన మా బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, బి ఆర్ ఎస్ (38) వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, హమీద్, నరేందర్, చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్, ఉర్దూగా మాజీ చైర్మన్ అన్వర్ పాషా, రుక్మందర్ బండారి, వేముల ప్రసాద్, అమ్ముల వేణు, మాజీ సర్పంచ్ మోతి, శివ, శ్రీకాంత్, బత్తుల శీను, కన్ని, హైమద్, బొందుగుల శ్రీధర్, సురేందర్, పావులూరు చంద్రయ్య, ముత్యాల ప్రవీణ్, పిల్లి కుమార్, బట్టు మంజుల, పాషా, కాజా, లచ్చిరాం, మనోజ్, వినోద్,భూపతి శ్రీను, సయ్యద్ జానీ, కాళీ, కాపు శ్రీకాంత్, ఇర్ఫాన్, యూనిరి రాజేష్,ముదిగుల శివ, నూతన్, జగడం కిరణ్, జూపెల్లి దుర్గాప్రసాద్, వాసు మల్ల గౌతం, ఎస్ కే అహ్మద్ ఎస్కే అహ్మద్, అప్సర్ జహ 1వ వార్డు మెంబర్, తగరం శీను, విడగొట్టి మహేష్, వినగంటి శ్రీను, బషీర్ భాష, యాకూబ్ గోరి, పావురాల పుల్లయ్య, కట్టా వెంకన్న, పోతురాజు సతీష్, కట్టా మహేష్, పోతురాజు శీను, కట్ట నాగమణి, పి రమణ, కట్టా ప్రవీణ్, కట్ట భార్గవ్, వడ్డే మనోజ్, యూసఫ్ ఖాన్, ఈ రాంబాబు, తగరం రాంబాబు, ఉరుపెట్టి పుల్లయ్య, మంగళగిరి రామకృష్ణ, పింగళి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేదు..

**- వేగవంతంగానే ప్రక్రియ**
**- మార్కెట్ యార్డ్ క్లీనింగ్‌కు ప్రత్యేక చర్యలు..**
**- రైతులు ఆందోళన చెందవద్దు..**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న**

ప్రజాదివాస్
కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగానే కొనసాగుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేదని, వరి, మొక్కజొన్న కొనుగోళ్లు యథావిధిగా సాగుతున్నాయని తెలిపారు. శుక్రవారం మార్కెట్ యార్డును స్వయంగా సందర్శించిన చైర్మన్ ఆకుల నరసన్న, యార్డులో పారిశుధ్య నిర్వహణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. రెండు నుంచి మూడు రోజుల్లో మార్కెట్ యార్డ్ మొత్తం క్లీనింగ్ పనులు పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. చివరి గింజ వరకూ వరి, మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు



ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని గుర్తుంచుకోవాలని ఆకుల నరసన్న పేర్కొన్నారు.

# తెలంగాణ గృహ నిర్మాణ శాఖ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఇనగాల

**- హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



ప్రజాదివాస్
హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరియు గృహ నిర్మాణ ప్రగతిపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని కీలక విషయాలను లేవనెత్తారు.గత 15 సంవత్సరాలకు పైగా నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో బలమైన పరిచయాలు, ప్రజాదరణ కలిగి కలిగి ఉండటం, ప్రజా సమస్యలపై తనకున్న అవగాహనను వివరించారు. నిరంతరం పార్టీ కోసం, ప్రజల కోసం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు నిరుపేదల అవసరాలను గుర్తించి, తనకు కూడా ప్రత్యేక కోటా ద్వారా కొన్ని ఇండ్లను కేటాయించాలని, తద్వారా నిజమైన లబ్ధిదారులకు మరింత వేగంగా న్యాయం చేసే అవకాశం ఉంటుందని మంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# వంగూర్ మండల కేంద్రంలో పిడుగుపాటుకు గురై మహిళ మృతి

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**



ప్రజాదివాస్
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో పిడుగుపాటుకు గురై మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వంగూర్ మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ గారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పిడుగుపాటుకు గురై మృతి చెందడం జరిగింది. మహిళ మరణ వార్త వినగానే గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తగిన ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో ఆగని బహుళా అంతస్తుల అక్రమ నిర్మాణాలు

- నోటీసులు అందుకున్న ఆగని అక్రమ నిర్మాణాలు
- 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకునేది ఎవరు ?
- గిరిజన చట్టాలను లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలకు పార్కింగ్ ప్లేసులు వుండవు రోడ్లమీదనే వాహనాలు

ప్రజాదివాస్

చుంచుపల్లి మే 15 (): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచయతీ పరిధిలో అనేక బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. గతంలో అనేక అక్రమ నిర్మాణాలపై దినపత్రిక లో ఎన్నో కథనాలు ప్రచురించాయి . అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలంటూ పలుమార్లు విద్యానగర్ సెక్రటరీ నుండి నోటీసులు అందుకున్న అక్రమ నిర్మాణదారులు. నోటీసులు అందుకుంటాం కానీ అక్రమ నిర్మాణాలు ఆపమన్నట్టుగా నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి..అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి 2018 పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే బాగుంటుంది. నోటీసులు జారీ చేసే క్రమంలో 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం నిర్మాణాలు నిలుపుదల చేయకపోతే



కఠిన చర్యలు అంటున్నారు తప్ప తీసుకోవడం లేదు. వారు ఎలాగూ చర్యలు తీసుకోలేరు మా పని మేము చేసుకుంటామంటూ అక్రమ నిర్మాణదారులు బరితెగించి నిర్మాణాలు చేస్తున్నారు 1/70 యాక్టులో నిర్మాణాలు చేపట్టవచ్చా చేపడితే గిరిజన చట్టాలు వారికి వర్తిస్తాయా లేక పంచాయతీ అధికారులు సిబ్బంది గిరిజన చట్టాలను తుంగలో తొక్కుత్నరీ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారా? ఇవన్నీ తెలిసిన అధికారులు మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటా అని బహువటంగానే చర్చించుకుంటున్న ప్రజలు . ప్రజాప్రతినిధులు ఉన్నా లేనట్టుగానే ఉన్నది. మరి వారైనా ఇటువంటి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేస్తారా లేదా అన్నది చూడాల్సిందే ఏది ఏమైనా విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు సైతం నిర్మిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు.. ఇలా అక్రమ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేకుండా నిర్మాణాలు చేస్తుండడం నిర్మాణాలు పూర్తయిన తర్వాత పార్కింగ్ ప్లేస్ ఉండక రోడ్లు మీదనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది దీనితో అనేక ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి ఎన్ని రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు చేసినప్పటికీ అనుమతులు లేని వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ ప్లేస్ లేక రోడ్లమీదనే వాహనాలు నిలుపుదల చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అనార్ధాలు జరగకుండా ఉండాలంటే ముందుగానే ఇటువంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఆకులు కాలాక చేతులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టుగా పార్కింగ్ స్థలాలు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులు నిర్మించకుండా ముందస్తుగానే కఠిన చర్యలు అధికారులు తీసుకుంటే ఈటువంటి ప్రమాదాలను నివారించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను జి ప్లస్ త్రీ నిర్మాణాలను సైతం నిలుపుదల చేసి వారికి అండగా నిలిచే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

15

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం..

ప్రజాదివాస్

బీబీపేట్ మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం"ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.జె.ఆర్. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్



ప్రొఫెసర్ డా. ఎ. వెంకట్రామ్ మరియు టీచింగ్ అసోసియేట్ డా. రాషద్ ఖాన్ హాజరై రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సుస్థిర సాగుపై అవగాహన కల్పించారు.రైతులు తక్కువ యూరియా వినియోగించి సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అవసరానికి మించి రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని రక్షించాలని తెలిపారు. సమగ్ర పురుగు నియంత్రణ (ఐ.పి.ఏం.) పద్ధతులను పాటించి పంటలను సంరక్షించాలని, పంట మార్పిడి విధానాలను అవలంబించి సుస్థిర ఆదాయం పొందాలని వివరించారు.విత్తనాల ఎంపికలో ధృవీకరించిన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందే మార్గాలను రైతులకు వివరించారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని సాగు విధానాలను మార్చుకోవాలని, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

# ములుగు వర్సిటీ తవ్వకాల్లో పురాతన ఆలయ ఆనవాళ్లు

- భూగర్భం నుంచి అకస్మాత్తుగా వచ్చిన నాగుపాములు
- భయంతో కంపించిపోయిన కార్మికులు నిలిచిన నిర్మాణ పనులు

ప్రజాదివాస్

ములుగు జిల్లాలోని ప్రతిష్టాత్మక సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శాశ్వత ప్రాంగణ నిర్మాణ పనుల్లో అద్భుతమైన, అదే సమయంలో భీతిగొలిపే దృశ్యాలు చోటుచేసుకున్నాయి. వర్సిటీ ప్రహరీ గోడ పునాది కోసం జరుపుతున్న తవ్వకాల్లో శతాబ్దాల నాటి పురాతన కట్టడాల శిథిలాలు బయటపడగా, అదే సమయంలో భూగర్భం నుంచి భారీ పాములు ప్రత్యక్షమవ్వడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ వార్త తెలియడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా అక్కడికి చేరుకుంటున్నారు.ప్రహరీ గోడ తవ్వకాల్లో పురాతన కట్టడాలు విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ సుమారు 8.07 కిలోమీటర్ల మేర శాశ్వత ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా జేసీబీలతో పునాదుల కోసం లోతుగా తవ్వకాలు జరుపుతుండగా, భూగర్భంలో భారీ రాతి శిలలతో కూడిన నిర్మాణాలు బయటపడ్డాయి. ఇవి పురాతన ఆలయ తరహా నిర్మాణాలని, చెక్కిన రాళ్లు మరియు స్తంభాల ఆనవాళ్లు కనిపిస్తున్నాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రాంతం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి దగ్గరగా ఉండటంతో.. ఇవి కాకతీయుల కాలం నాటి ఉప ఆలయాలు లేదా ఆనాటి చారిత్రక కట్టడాల శిథిలాలు కావచ్చని భావిస్తున్నారు. ఈ ఆనవాళు శతాబ్దాల నాటి ప్రాచీన సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.భారీ సర్పాల ప్రత్యక్షం.. పనుల నిలిపివేత తవ్వకాల సమయంలో కేవలం రాళ్లే కాకుండా, భూగర్భంలోని రాళ్ల సందుల నుండి అకస్మాత్తుగా భారీ నాగుపాములు, ఇతర పెద్ద సర్పాలు బయటకు వచ్చాయి. ఊహించని విధంగా పెద్ద సంఖ్యలో పాములు ప్రత్యక్షమవడంతో అక్కడ పనిచేస్తున్న కూలీలు, జేసీబీ ఆపరేటర్లు భయంతో పరుగులు తీశారు. పురాతన కట్టడాలు ఉన్న చోట పాములు ఉండటం దైవకార్యంగా కొందరు స్థానికులు




భావిస్తుండగా, కార్మికులు మాత్రం ప్రాణభయంతో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఆనవాళ్లపై పూర్తి స్థాయి స్పష్టత కోసం విశ్వవిద్యాలయ వర్గాలు మరియు స్థానిక రెవెన్యూ అధికారులు పురాతత్వ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ కట్టడాలు ఏ కాలం నాటివి? వీటి వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం ఏమిటి? అనే విషయాలను నిపుణులు పరిశీలించనున్నారు. అప్పటి వరకు తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని యథాతథంగా ఉంచాలని అధికారులు నిర్ణయించారు. ఈ అరుదైన పరిణామంతో ములుగు జిల్లాలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ పురాతన కట్టడాల గురించే చర్చ జరుగుతోంది.

# అమ్రాబాద్ మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర రెడ్డి

శాలువాతో సన్మానించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు



ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. అనంతరం మండలంలోని పలు సమస్యలపై చర్చించి వివరాలు తెలుసుకున్నారు. మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మార్వో వెంకటేశ్వర రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తాలూకా ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, శంకర్, ఈసీ కమిటీ సభ్యురాలు గుంత సరిత, ప్రచార కార్యదర్శి జి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న తునికాకు బోన స్ చెల్లించకపోతే ఒక్క తునికాకు బస్తా కూడా కల్లాల నుండి కదలదు.

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి.

ప్రజాదివాస్

తునికాకు బోనస్ ఇవ్వకుండా కార్మికులను మోసం చేస్తున్నారని ఒక ప్రకటనలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ 2016 నుండి 2021 వరకు 200 కోట్ల రూపాయలు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పోరాట ఫలితంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసినా కూడా తునికాకు కార్మికులకు బోనస్ అందలేదు గ్రామంలో 100% కార్మికులు ఉంటే అందులో 10 శాతం మందికి 100% డబ్బులు కాకుండా ఏదో కొంత డబ్బులు వేసి బోనస్ అయిపోయిందని ఫారెస్ట్ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు మిగతా డబ్బులని పక్కదారులకు మళ్లించే ప్రయత్నం చేశారు ఎన్ని దఫాలు అడిగినా కూడా ఒక్క తునికాకు కార్మికుని కూడా పూర్తిగా బోనస్ చెల్లించలేదు 2022 నుండి 25 వరకు కూడా బోనస్ డబ్బులు వస్తాయని ఆశ చూపుతూ వాళ్ళ టార్గెట్ పూర్తి చేసుకొని బోనస్ డబ్బుల గురించి మాత్రం స్పందించకుండా అసలు కట్టకు బోనస్సు ఎంతనో రేటు కూడా నిర్ణయం చేయకుండా కార్మికులను అనేక సంవత్సరాలుగా మోసాలు చేస్తున్నారు అడిగినా కూడా స్పందించకుండా డబ్బులు రాలేదని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు, ఈ సంవత్సరం కూడా మైకులు పెట్టి బోనస్ డబ్బులు వస్తాయని మళ్లీ అదే మోసపూరిత మాటలు చెబుతున్నారు కాబట్టి బోనస్ డబ్బులు గతంలో ఉన్నాయి చెల్లించాలి అదేవిధంగా ఈసారి బోనస్ డబ్బులు ఇవ్వకపోతే కట్టకు పది రూపాయలు ఇస్తేనే చినికాకు బస్తాలను కల్లాల నుంచి పంపిస్తామని కార్మికుల తరపున డిమాండ్ చేస్తున్నాం



ఇప్పటికైనా బస్తాలు పంపించేంతలోపు తునికాకు బోనస్ డబ్బులు విషయం గురించి తేల్చకపోతే ఒక్క బస్తా కూడా ఫారెస్ట్ అధికారులు చెణికాకు చెట్లు పట్టుకుపోకుండా చేస్తామని ప్రజల తరఫున తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాలి దిలీప్ ఈసం విజయ్ కుమార్ నాలి కార్తీక్ అగబోయిన ప్రశాంత్, గుమ్మడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ లో జనాభా ఘనన కార్యక్రమం

ప్రజాదివాస్

ఆత్మకూర్ గ్రామము జనాభా ఘనన 2027 కార్యక్రమం లో డేటా ఎంట్రీ కార్యక్రమం బి.సోమయ్య సూపెర్వైజర్ సర్కిల్ లో ప్రారంభించడము జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూర్ మండలం ఫీల్డ్ ట్రైనర్



మరియు సూపెర్వైజర్ బొమ్మేరా సోమయ్య మాట్లాడుతూ ప్రజలు సరైనా సమాదానాలు ఇచ్చి ప్రభుత్వము చెప్పట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఏనుమారాటర్స్ జై. రవికుమార్, జోసెఫ్ఫినే , స్వరూప, డి. రవి, అనిత మరియు కొత్తగట్టు ఏనుమారాటర్ ఏ. బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# నేరాలకు చెక్... రౌడీ షీటర్లకు పోలీసుల అల్టిమేటం

- ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కఠిన హెచ్చరిక
- మంచి ప్రవర్తన బాండ్‌కు చర్యలు... ఉల్లంఘిస్తే రూ.2 లక్షల బాండ్ అమలు

ప్రజాదివాస్




ఆత్మకూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో నేర కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆత్మకూరు పోలీసులు రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపారు. ఈ నేపథ్యంలో రౌడీ షీటర్లు జిన్నా వెంకట రమణ రెడ్డి, అర్షం బాలకృష్ణ, పెర్మండ్ల బిక్షపతిని గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు, భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనరాదని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, మంచి ప్రవర్తన కోసం ఆరు నెలల పాటు బాండ్ ఓవర్ ప్రొసీడింగ్స్ చేపట్టాలని ఆత్మకూరు తహసీల్దార్‌కు రిక్విజిషన్ పంపినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో ఒక్కొక్కరిపై రూ.2 లక్షల బాండ్ అమలు చేస్తామని హెచ్చరించారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసుల ఈ చర్యలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాదివాస్

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ తండ్రి చెన్నప్ప,ఉపాధ్యక్షుడిగా బూసని శ్రీకాంత్ తండ్రి ఆంజనేయులు, కార్యదర్శిగా ఎ కృష్ణయ్య తండ్రి బాలయ్య,కోశాధికారిగా నందమోని వెంకటయ్య o/శీ కరెన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం దొడగుంటపల్లి గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారు.అనంత ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు నాగన్న, నందమోని తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, ఆంజనేయులు, బి ఆంజనేయులు, దండు చిన్న రాములు, దండు చెన్నారాయుడు, దండు పెద్ద కురుమన్న, టైలర్ కురుమయ్య, రాజశేఖర్, తోకల సైదులు, బి శ్రీనివాసులు, బి సైదులు, డి కృష్ణ, జంగం నాగరాజు, జేబి రాములు, సంఘం సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గోవులను అక్రమంగా తరలిస్తే శిక్ష తప్పదు

పెబ్బేర్ ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్



ప్రజాదివాస్

పెబ్బేరు మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు,దూడలు ఇతర పశువులను అక్రమంగా అమ్మడం, కొనుగోలు చేయడం అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా,వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పశువులను తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు,వాహన తనిఖీలు రాత్రి గస్తీ నిర్వహించబడతాయని తెలిపారు.ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మత సామరస్యాన్ని పాటించాలని,అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పెబ్బేరు ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

- ఘన సన్మానించిన తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్ వారి బృందం.

ప్రజాదివాస్

హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ నగరంలోని శ్రీ వారాహి బ్యాంకుట్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.కార్యక్రమంలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం హనంకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ బొదిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్రీడాకారుడిగా ఉండటంతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడారంగంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.హైదరాబాద్ తరువాత హనుమకొండ వరంగల్ నగరాన్ని క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో హనుమకొండ, వరంగల్ ప్రాంతానికి క్రీడా విశ్వవిద్యాలయం తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు మరియు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నారని వివరించారు. జిల్లాలో క్రీడలకు మరింత ప్రాధాన్యత పెరిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ బాధ్యతలు తనకు అప్పగించిన తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్



అధ్యక్షులు, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై విశ్వాసం ఉంచి ఆదరించిన జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడా సంఘాల నాయకులు మరియు వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాసం యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి దుబాయ్ సంతోష్ కుమార్, సంఘాల ప్రతినిధులు నాయకపు నాగరాజు, విష్ణువర్ధన్, వల్లెం సుధాకర్, సంపత్, రాజు రామకృష్ణ, దాసారాపు సారయ్య, పరిపూర్ణచారి, కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

ప్రజాదివాస్

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నందుకు గాను 2026 సంవత్సరం లూసియానా యూనివర్సిటీ (అమెరికా) హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించినందుకు శుక్రవారం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ సమ్మయ్య వృత్తి రీత్యా నెక్కొండ మండల పశు వైద్యం గోపాలమిత్ర గా పని చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా ఏ



ఒక్కరి దగ్గర ఏమీ ఆశించకుండా తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి మొక్కలను కొనుగోలు చేసే మండల వ్యాప్తంగా మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించబడిన మొక్కలు మండలంలో మహా వృక్షాలుగా ఎదిగి అటు మానవాళికి ఇటు పక్షులకు, జంతువులకు గాలి, నీడ, ఆహారం అందిస్తుండడం గమనార్హం అని అన్నారు. రానున్న భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న సమ్మయ్య సేవలను గుర్తించి 2026 సంవత్సరం కు గాను లూసియానా యూనివర్సిటీ (అమెరికా) వారు హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డు ప్రకటించడం తెలిసి అవార్డు అందుకుంటున్న సమ్మయ్య ను నెక్కొండ మండల కేంద్రంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య కు హరితమిత్ర ఇంటర్నేషనల్ అవార్డుకు ఎన్నిక కావడంతో నెక్కొండ మండలంతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సమ్మయ్య అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన సమ్మయ్య పలు సామాజిక కార్యక్రమాలతో గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవడం గ్రామానికి గర్వకారణం అని డ్యాగల శ్రీనివాస్ కొనియాడారు.

# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

ప్రజాదివాస్

పోలీస్ చెక్ పోస్టుల్లో సిబ్బంది తప్పని సరిగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.గోవులతో పాటు మూగ జీవాల అక్రమ రవాణా నియంత్రణ చేసేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చెక్ పోస్టుల్లో సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్ పోలీస్ చెక్‌పోస్ట్‌ను అకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ తనిఖీ భాగంగా ముందుగా పోలీస్ కమిషనర్ చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన బారీకేడ్లను పరిశీలించడంతో పాటు, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపి ఈ చెక్‌పోస్ట్‌లో రికార్డుల నిర్వహణ, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని చెక్‌పోస్ట్‌లో సిబ్బంది కోసం ఎయిర్‌కూలర్, మంచినీటి ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చెక్‌పోస్ట్ సిబ్బంది పలు సూచనలు చేస్తూ పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా ఇక్కడ నియమించబడిన సిబ్బందిలో సగం మంది తనిఖీ నిర్వహించాలని, మరో సగం మంది విశ్రాంతి తీసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా



ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయాలని,కంటైనర్లను సైతం తనిఖీ చేయాల్సి వుంటుందని. విధి నిర్వహణలో చెక్‌పోస్ట్ సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ వెంట ఆత్మకూర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్ వున్నారు.

# నీరుకుళ్ళ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపి

ప్రజాదివాస్



ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను పోలీస్ కమిషనర్ రైతులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుకోవడంతో , ధాన్యం తరలించేందుకుగా అవసరమైన లారీలు అందుబాటు లేక చాలా ఇబ్బందులకు గురౌవుతున్నట్లు రైతులు పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుక పోవడంతో స్పందించిన సిపి లారీల సమస్యను జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకపోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ రైతులకు బరోసానిచ్చారు.పోలీస్ కమిషనర్ వెంట ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్, ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు వున్నారు.




### కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

# చివరి నిముషంలో షోలు రద్దు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు




వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# కేన్స్‌లో అలియా హొయలు

సినిమాల్లో తనదైన నటనతో ఆకట్టుకుంటూనే.. అవకాశం వచ్చిన ప్రతిసారి పలు అంతర్జాతీయ వేడుకలలో తళుక్కున మెరుస్తుంటుంది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఇప్పుడామె మరోసారి ప్రతిష్ఠాత్మక కేన్స్ చిత్రోత్సవాలకి హాజరై తన స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకుంది. ఇటీవలే ప్రారంభమైన ఈ వేడుకల్లో పింక్ షేడ్‌లోని గౌను ధరించి రెడ్‌కార్పెట్ హొయలొలికించిందీ తార. ఈ సందర్భంగా అలియా భారతీయ బాక్సాఫీస్ వద్ద కేవలం పురుష ఆడియన్స్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకొని సినిమాలు తీయడాన్ని ప్రశ్నించింది. "ప్రపంచవ్యాప్తంగా 'బార్బీ' లాంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ఎప్పుడూ హీరో ప్రాధాన్యం కలిగిన చిత్రాలే ఎక్కువగా తీస్తున్నారు. 75శాతం సినిమాలు మాస్ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని రూపొందిస్తున్నారు. మరి మహిళా ప్రేక్షకుల సంగతేంటి? వారికి కావాల్సిన సినిమాలు ఎవరు తీస్తారు? నేను హీరో ప్రధానంగా సాగే యాక్షన్ సినిమాలు తీయొద్దని చెప్పడం లేదు. కానీ సినిమాలు ఒక వర్గం కోసం మాత్రమే కాదని.. అందరి కోసం రూపొందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నా. సినిమాల్లో ప్రధాన పాత్రలో హీరో నటిస్తున్నారా? లేక హీరోయిన్ నటిస్తుందా? అనేది ప్రేక్షకులు చూడరు. వాళ్లు కథను మాత్రమే చూస్తారు. భవిష్యత్తులో మహిళా ప్రధాన పాత్రలతో మరిన్ని థియేట్రికల్ చిత్రాలు రావాలని ఆశిస్తున్నాన"ని చెప్పుకొచ్చింది అలియా.




# వాళ్లందరూ మనింట్లో అద్దాలు లేవనుకుంటారేమో : టబు


సినీ పరిశ్రమలోని నటీమణుల వయసుపై సమాజం అనవసరంగా ఎక్కువ దృష్టిపెడుతోందని ప్రముఖ నటి టబు అన్నారు. మహిళలు సాధిస్తోన్న విజయాల కంటే ఏజ్ గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. వయసు పెరుగుతున్న విషయాన్ని ఎలాంటి మొహమాటం లేకుండా అమ్మాయిలు అంగీకరిస్తుంటే.. బయట ప్రపంచం మాత్రం దాని గురించి ఎక్కువగా చర్చిస్తోందన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంపై స్పందించారు.

"మీ వయసుపై మీకన్నా ఇతరులకే ఎక్కువ ఆందోళన ఉంటుంది. ఇంట్లో అద్దం లేనట్లుగా వచ్చి మీకు చూపించాలని చూస్తారు. వయసు పెరగడం ఒక్క రోజులో జరిగే మార్పు కాదని మనకు అర్థం అవుతూనే ఉంటుంది. ఈరోజు 20 ఏళ్ల వయసులో నిద్రపోతే రేపటికి అది 45 ఏళ్ల వయసుకు చేరదు కదా" అని అన్నారు. ముఖ్యంగా సినీ రంగంలో హీరోయిన్‌ల వయసుపై అధిక విమర్శలు రావడం బాధాకరమని టబు అభిప్రాయపడ్డారు.

ఇక సినిమాలను తిరస్కరించే విషయంలో కూడా తాను ఎప్పుడూ నిజాయతీగా ఉంటానని టబు తెలిపారు. "సినిమా చేయకూడదనుకుంటే అసలు కారణం చెప్పొద్దు. డేట్స్ లేవని చెప్పి వెళ్లిపోమని చాలామంది నాకు సలహా ఇచ్చారు. కానీ నాకు స్క్రిప్ట్ నచ్చకపోతే నచ్చలేదనే చెప్పేస్తా" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె నటించిన 'భూత్ బంగ్లా' ఆదరణ సొంతం చేసుకుంటోంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'స్లమ్ డాగ్'లో టబు నటిస్తున్నారు. దీనితో పాటు నాగార్జున 100వ చిత్రంలోనూ ఆమె కీలక పాత్రలో కనిపించనున్నారు.




# మైసా కోసం రష్మిక ప్రత్యేక ట్రైనింగ్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.